# జస్ట్ ఫ్రెండ్‌షిప్

డా॥ ఎమ్. పద్మినీదేవి



‘రంగమ్మా’ వీధిలో అరటిపళ్ళ కేక వినబడుతోంది. వెళ్ళి పిలు బేరం చేసి ఓ డజను పట్రా’ సుజాత కేకపెట్టింది.

రంగమ్మ వెళ్ళి పళ్ళు తీసుకువచ్చి ‘పది రూపాయలియ్యండమ్మా’ అని అడిగింది.

‘టేబిల్ మీద నా పర్స్ ఉంది తీసి ఇయ్యి’ అంది సుజాత. ఉదయమే వంట, టిఫిను తయారుచెయ్యాలి. పిల్లల్ని సిద్ధంచేయాలి. వాళ్ళకి తినిపించటమనే యజ్ఞం ఒకటి ఉంది. అందువల్ల ఆమె చాలా బిజీగా ఉంది.

రంగమ్మ నమ్మకస్తురాలే. అయినా భయస్తురాలు కూడా. ఎందుకైనా మంచిది అని పర్సు తీసుకెళ్ళి శేఖర్ చేతికిచ్చి ‘ఓ’ పది రూపాయలియ్యండయ్యగారూ!’ అంది.

పేపరు మడిచిపెట్టి పర్స్ జిప్ తీసి పది రూపాయలు తీసి ఇచ్చాడు రంగమ్మకి. ఆ తియ్యటంలో ఏవో కాగితాలు కిందపడ్డాయి. శేఖర్ ఆ కాగితాలు తీసి యథాలాపంగా చూశాడు. అవి రెండు సినిమా టిక్కెట్లు. నిన్నటి మార్నింగ్ షోవి.

రంగమ్మ పెరట్లో పని చూసుకుంటోంది. వీధిలో పిల్లల స్కూల్ ఆటో వచ్చింది. పిల్లల పుస్తకాల బేగ్‌ల్ని, టిఫిన్, మంచినీళ్ళ బాగ్‌ల్ని మోసుకుని వెళ్ళి సుజాత పిల్లల్ని ఆటో ఎక్కించి వచ్చింది.

“ఏమిటీ నిన్న ఎక్కడికైనా వెళ్ళావా?” గుండెలోంచి ఎగదన్నుకొస్తున్న భావాలు గొంతు కింద అదిమిపెట్టి సాధ్యమైనంత మృదువుగా అడిగాడు శేఖర్ వంటింటి గడపలో నుంచుని.

వంటిల్లు సద్దుకుంటున్న సుజాత చాలా మామూలుగా ‘ఆ మర్చిపోయా. అయినా నిన్నరాత్రి మీరొచ్చేసరికి పది దాటిందిగా. నాకప్పటికే నిద్ర ముంచుకొని వస్తోందాయె’ అంది భర్తని ఓరకంట గమనిస్తూ.

‘ఏం మర్చిపోయావు’ అప్పటికే శేఖర్ మొహం ఎర్రబడింది.

‘అదే నా ఫ్రెండు వస్తేనూ మార్నింగ్ షోకి వెళ్ళాను’ అని సుజాత వంటింట్లో అన్నీ సర్ది వంటంతా టేబిల్ మీద తెచ్చిపెట్టింది.

‘కాస్త కాఫీ ఇమ్మన్నారా’ అడిగింది.

‘ఫ్రెండా ఎవరు? ఆడా మగా?’ అని అనుమానంతో ఉన్న శేఖర్‌కామాట వినిపించలేదు.

‘అయినా మీరో అరగంటలో భోంచేస్తారుగా’ అంటూ తను కాఫీ కలుపుకు తెచ్చుకుని విశ్రాంతిగా కూర్చుని తాగటం మొదలుపెట్టింది.

శేఖర్‌కి సమాధానం దొరక్క తలనొప్పి వచ్చినట్లయింది. పోనీ ‘ఆ ఫ్రెండెవరా’ అని అడుగుదామా అనిపించింది, కానీ మళ్ళీ వెనక్కి తగ్గాడు.

సుజాత నెమ్మదస్తురాలు. అనుకూలవతి అయిన భార్య. చక్కగా ఉద్యోగం చేస్తూ ఇల్లు కూడా సమర్థవంతంగా నిర్వహించేది, కాని ఇద్దరు పిల్లలు పుట్టినాక వాళ్ళ ఆలనాపాలనా పెద్ద సమస్య అయింది. అత్తగారు, అమ్మ కూడా ముసలివాళ్ళే. తమ దగ్గరకి వచ్చి ఉండేందుకు ఇష్టపడలేదు. దాంతో చివరికి సుజాత ఉద్యోగం మానేసింది. తనకీ బాగా సంపాదన పెరగటంతో ఆర్థిక సమస్యలేం లేవు.

శేఖర్ తీవ్రంగా ఆలోచిస్తున్నాడు. ఆ మధ్య తన జేబులో రెండు సినిమా టిక్కట్లు సెకండ్ షోవి పట్టుకుంది సుజాత. అంతకు ముందు రోజు లేటవటానికి కారణం ఫ్రెండ్ పార్టీ అని అబద్ధం చెప్పాడు శేఖర్. సినిమా టికెట్స్ నిజం చెప్పాయి. భార్య హోదాతో సుజాత నిలదీసింది. అందులో ఆవిడ తప్పేం లేదు. కానీ అబద్ధం ఆడటంవల్ల శేఖర్ తప్పుచేశాడని అనుమానం కలిగింది సుజాతకి. శేఖర్

సారీ చెబితే బాగుండేది. శేఖర్ తల నొక్కుకోటం సుజాత గమనిస్తూనే ఉంది.

'తలనెప్పిగా ఉందేమిటి' మామూలుగా అడిగింది. 'ఇంతకీ నీ ఫ్రెండ్ గురించి చెప్పావుకాదు! స్కూల్‌మేటా కాలేజీమేటా.లేకపోతే కొలీగా' మామూలుగా అడగటానికి ప్రయత్నం చేశాడు శేఖర్.

"అన్నట్లు మీకు ప్రశాంత్ గురించి చెప్పనేలేదు గదూ! వాడు నా చిన్ననాటి నేస్తం. చిన్నప్పుడు అంటే కోతికొమ్మచ్చులు, కుంటాటలూ ఆడే సమయంలో అన్నమాట! మా పక్కింట్లో ఉండేవాడు." సుజాత చెప్పుకుపోతోంది.

"మొన్నెప్పుడో వారం క్రితం సూపర్‌బజార్‌లో కలిశాడు, ఇంటికొచ్చాడు నాతో. అసలారోజే మ్యాటినీకి వెళదామన్నాడు".

"వెళ్ళలేకపోయావూ!" శేఖర్ గొంతులో కొంచెం కరుకుతనం వచ్చింది. సుజాత ఉత్సాహంలో గమనించలేదు. 'భలేవారే మ్యాటినీకి ఎలా వెళతాను. పిల్లలు 4 గంటలకల్లా ఇంట్లో ఉంటారాయె. వాళ్ళకి చేసేందుకింట్లో ఎవరున్నారూ! అందుకనే నిన్న మార్నింగ్ షోకి వెళ్ళాం."

'మరి నాకు చెప్పలేదేం ఇదంతా' విసుగ్గానే అడిగాడు శేఖర్.

'బాగుంది ఎలా చెబుతాను. ఉదయం నాకు ఊపిరి పీల్చుకునే టైమే ఉండదు. ఇక సాయంత్రం మీరు ఇంటికొచ్చి ఎన్నాళ్ళయింది? ఆఫీసంటారు, పార్టీలంటారు, అదంటారు, ఇదంటారు. అర్ధరాత్రి వచ్చి తిన్నరోజున ఓ ముద్ద తింటున్నారు. లేకపోతే అలాగే పడుకుంటున్నారు. మనిద్దరికీ మాట్లాడుకోటానికి తీరుబడి ఎక్కడ? అయినా ఇదేమంత ముంచుకుపోయిన విషయమట పనిగట్టుకు చెప్పటానికి' సుజాత కాస్త గొంతు పెంచింది.

శేఖర్ గతుక్కుమన్నాడు. 'ఇంతకీ అతనేం చేస్తున్నాడో' గోడవైపు మొహం పెట్టి తనలో అనుకున్నట్లుగా అడిగాడు.

'ఏదో చిన్న ఉద్యోగం చేస్తున్నాడట. అన్నట్లు బిజినెస్ చెయ్యాలనుకుంటున్నాను లోన్ కోసం ట్రై చేస్తున్నానన్నాడు. మీరేమన్నా హెల్ప్ చెయ్యగలరా?' భర్త మొహంలోకి చూస్తూ అడిగింది సుజాత.

'సరె సరె చూద్దాం ముందు నాకన్నంపెట్టు టైమైంది' అంటూ లేచాడు శేఖర్.

అన్నం తిని బయల్దేరుతుంటే తనూ చెప్పులు వేసుకుని తాళం పెట్టుకుని బయల్దేరింది.

'కాస్త నన్ను బ్యాంకు దగ్గర దింపి వెళ్ళండి' అంటూ 'బ్యాంకుకెందుకు? ఇంట్లో పైకం లేదా?' ఆశ్చర్యపోయాడు శేఖర్.

"నిన్న ప్రశాంత్‌కి కావాలంటే రెండువేలిచ్చాను అందుకని... సుజాత మాట పూర్తి కానీయలేదూ! శేఖర్‌కి తిక్క వచ్చింది. 'రెండు వేలా డబ్బా చిల్లపెంకులా' అన్నాడు.

'అదేమిటండీ డబ్బయినా, చిల్లపెంకులయినా నేను అప్పుగా ఇచ్చాను కానీ ప్రెజెంటేషన్‌గా ఇచ్చానా ఏమిటి? ఏదో జస్ట్ ఫ్రెండ్‌షిప్. ఆ మాత్రం సహాయం చెయ్యగూడదూ!'

శేఖర్‌కామాటలు చెంపదెబ్బల్లా తగిలినాయి. 'బ్యాంక్ వచ్చింది ఆపండి' అంటూ స్కూటర్ దిగి విసవిస నడిచి వెళ్ళిపోయింది సుజాత.

ఆఫీసుకెళ్ళి శరీరం సీట్లో పడేశాడు గాని మనసు మాత్రం శరీరంలో లేదు. సుజాత ఏం చేస్తోందో అనే ఆలోచన.

'హాయ్ బాస్' చనువుగా వచ్చి చెయ్యి పట్టుకుని ఊపింది లీల. శేఖర్ ఈ లోకంలో పడ్డాడు. లీల సమ్మోహనకరంగా ఓ నవ్వు విసిరేసి తన సీటుకు వెళ్ళిపోయింది.

నిన్న మార్నింగ్ షోకి వెళ్ళింది. ఈ రోజు ఇంకెక్కడికి ప్లాన్ చేసుకుంటారో. నిన్న రెండువేలిచ్చింది. ఇక ముందు ఎంత డబ్బు ఇస్తుందో. శేఖర్ మనస్సు ఉడికిపోతోంది. తను పదింటికి ఆఫీసుకు వెళితే రాత్రి పదింటివరకు ఇల్లు చూడటం లేదు. పిల్లలు ఎనిమిదిన్నరకి స్కూలుకు వెళితే నాలుగ్గంటలకి గాని రారు. ఉదయం పది నుంచి నాలుగు వరకు సుజాత ఏంచేసినా చూసేవారు లేరు. అడిగేవారు లేరు.

శేఖర్ ఒళ్ళంతా చెమట పట్టేసింది. 'అనవసరంగా సుజాతని ఉద్యోగం మానిపించాను' అనుకున్నాడు.

"ఏమిటీ దీర్ఘంగా ఆలోచిస్తున్నారు. సాయంత్రం ఎటు వెళదామా అని ఆలోచిస్తున్నారా? ఈరోజు..." లీల కొంచెం వంగి గుసగుసలాడింది.

మొదటిసారిగా శేఖర్‌కి భయమేసింది. 'కుదరదు నాకీరోజు పని ఉంది' అని గబగబా అర్జంట్ ఫైల్ తీశాడు.

తప్పంతా తనదే. సినిమాకి వెళ్ళి అబద్ధం చెప్పినప్పుడు సుజాత పెద్దగా ఏమీ అనుకోలేదు కానీ పొరపాటున లేడీస్ కర్చీఫ్ తన జేబులో దొరికినప్పుడు అనుమాన పడింది. లీల బర్త్‌డేకి తను కొన్న గోల్డ్‌చైన్ బిల్లు విషయం బయట పడింది.

సుజాత తగువు వేసుకుంది. "ఏమిటీ ఏదో ప్రెజెంటేషన్ ఇచ్చినంతలో కొంపలు కూలిపోయినట్లు గొడవపెడుతున్నావ్. జస్ట్ ఫ్రెండ్‌షిప్ అంతే అని చెప్తున్నాగా" అంటూ తిరగబడి పోట్లాడాడు.

అసలు తన తప్పేముంది. పెళ్ళయిన కొత్తలో ఇద్దరూ చెట్టాపట్టాలేసుకుని తిరిగేవారు. ఇద్దరూ ఆఫీసు నుంచి వచ్చి కాఫీ తాగి బయల్దేరితే హాయిగా తిరిగి ఎక్కడో భోజనం చేసి వచ్చేవారం.

పాప పుట్టటంతో షికార్లు తగ్గినాయి. చలికాలం జలుబు చేస్తుందని, వేసవికాలం ఎండ కొడుతుందని, వర్షాకాలం తడిస్తే జ్వరమొస్తుందని వారానికోరోజు కూడా బయటికి వెళ్ళటం కుదిరేది కాదు. సుజాత ఉద్యోగం మానేసింది. ఇద్దరు పిల్లల తల్లయింది. పిల్లలే ఆవిడ లోకం. వాళ్ళు స్కూల్లో చేరారు. సాయంత్రం వాళ్ళ హోంవర్కు, సుజాత ఇంటికి పరిమితమై పోయింది.


ఈ సమయంలోనే ఆధునికంగా పెరిగిన లీల ఆఫీసులో చేరింది. నిజానికి శేఖర్ హద్దులు దాటలేదు. కానీ వాళ్ళ కలుపుగోలుతనం షికార్లు వేలెత్తి చూపేలానే ఉన్నాయి.

సుజాతకి తన విషయం పూర్తిగా తెలిసినట్లుంది. అందుకే వాడెవడినో... శేఖర్ మనస్సు గతుక్కుమన్నది. ఎందుకో సుజాత మంచి తనాన్ని అతను శంకించలేక పోయాడు. కానీ అనుమానం అతన్ని అంటు జాడ్యంలా పట్టుకుని వదలటం లేదు.

టైము చూశాడు. 2 గంటలయ్యింది. తల నొప్పి అని పర్మిషన్ తీసుకుని ఇంటికి బయల్దేరాడు.

తలుపు దగ్గరవేసుంది. మెల్లగా తలుపు తోశాడు శేఖర్. సుజాత వంటింట్లో ఏదో చేస్తోంది.

'సుజా ఏం చేస్తున్నావ్?' సోఫాలో కూచుంటూ



## ఆడాళ్లూ మీకు జోహార్లు

కాకాని కమల

'పాడిందే పాట పాచిపళ్ళ దాసరి' అని 'అయ్యగారు ఏం చేస్తున్నారు?' అంటే చేసిన తప్పులు దిద్దుకుంటున్నాడంటూ... మనకు కొన్ని సామెతలున్నాయి. ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న సామెత కూడా ఒకటి ఉంది. అయితే ఈ సోది ఎందుకంటారా? ఏదన్నా ఒక సమస్య ఉంటే దానికి కారణాలు ఏమిటి అని ఆలోచించి పరిష్కారం కనుక్కుంటాం. ఇంక అలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా జాగ్రత్త పడతాం. కాని మొండి గడ్డి ఎంత చెక్కినా మళ్ళీ మొలుస్తుంది అంటారు. అలాగే ఆడవాళ్ళకి ఉన్న వరకట్న సమస్య కూడా. భర్త, అత్త, ఆడబిడ్డ, అదనపు కట్నం కోసం వేధించటం ఇంకా

## కాలం మారింది

ఎన్నాళ్ళు? ఇప్పటికి ఎన్ని కేసులు అయ్యాయి. అలాంటిదే ఇంకోటి... ఏం చేస్తాం? అందుకే మీకు ముందే చెప్పాగా..." పాడిందే పాట... పా...." అని. అసలు విషయం వినండి.

హైద్రాబాద్, నెహ్రూనగర్‌కి చెందిన మహబూబ్ బేగం (20)ను అదనపు కట్నం తీసుకురమ్మని భర్త ఇస్మాయిల్ (25) అత్త ఛోట్‌బీ (45) ఆడపడుచు నజ్జు (26) మహబూబ్ బేగంని వేధిస్తూ మానసికంగా నజ్జు నజ్జు చెయ్యడం మొదలెట్టారట. దాంతో ఆ బాధ పడలేక విసిగిపోయిన బేగం పోలీసులకు రిపోర్టు ఇచ్చింది. దాంతో చందానగర పోలీసులు ఆ ముగ్గుర్నీ అరెస్టు చేశారు.

మహబూబ్ బేగం మంచి పని చేసింది. చెయ్యదా మరి? ఇంకా ఎంతకాలం సహించాలి స్త్రీ. ఆడది అంటే అబల, సహనం ఓర్పు ఆమె స్వంతం. ఎల్లకాలం పడుంటుందిలే అనుకుంటే



పప్పులో కాలేశారని అర్థం. కాలం మారిపోయింది.

నేటి మహిళ తనపై ఏ అరాచకాన్ని సహించదు. ఏ దౌర్జన్యాన్ని భరించదు. ఎదురుతిరిగి తనకి తానే న్యాయం చేసుకొంటుంది. ఖబడ్దార్... కాలం మారింది... అని నిరూపిస్తుంది నేటి మహిళ.... ❁

పిలిచాడు శేఖర్.

'అరే అప్పుడే వచ్చారేంటి?' ఆనందం ఆశ్చర్యం కలిపి అడిగింది, 'వస్తున్నా' అంటూ కాఫీ గ్లాసుతో వచ్చింది.

'పిల్లలకోసం టిఫిన్ చేస్తున్నా ఇప్పుడే వస్తా తీసు కోండి' అని కాఫీ గ్లాసు ఇచ్చి లోపలికి వెళ్లింది.

కాఫీ సిప్ చేస్తూ టేబిల్ మీద ఉన్న లీల ఫొటో చూసి ఉలిక్కి పడ్డాడు శేఖర్.

సుజాత సామాన్యురాలు కాదు. లీల ఫొటో ఎలా సంపాదించింది. మెల్లగా ఫోటో అందుకున్నాడు. దీన్ని ఏం చెయ్యాలో అతనికి పాలుపోలేదు. సుజాత అడుగుల చప్పుడు విని చటుక్కున ఫోటో టేబుల్ మీద వదిలేశాడు. ఫోటో బోర్లా పడింది. 'టు డియర్ ప్రశాంత్ విత్ లవ్ లీల' అని రాసి ఉంది వెనక.

'పిల్లలు రోజు గొడవ చేస్తున్నారు పకోడీలు కావాలని. అందుకని చేశాను. తింటారా' వచ్చి కూచుంటూ అడిగింది..

శేఖర్ సమాధానం చెప్పలేదు. "సర్లెండి ఓ అరగంటలో పిల్లలు వస్తారుగా వాళ్ళతోపాటు తిందురుగాని. పాపం వాళ్ళతో గడిపి ఎన్నాళ్ళయింది. ప్రతిరోజూ 'నాన్నెప్పుడొస్తారమ్మా' అని గొడవచేసి చివరికి నిద్రపోతున్నారు. ఈ మధ్య మీరింటికి మరీ లేటుగా వస్తున్నారాయె" సుజాత మాట్లాడేస్తోంది.

ఆవిడ మాటల్లో అంతర్లీనంగా ఎత్తిపొడుపు శేఖర్‌కు తగులుతూనే ఉంది. కానీ దాన్ని శేఖర్ పట్టించుకోలేదు. ఇప్పుడు అతని ఎదురుగా ఉన్న సమస్య 'లీల ఫోటో'

'అన్నట్లు ప్రశాంత్ ఇందాక వచ్చాడు' అంది సుజాత.

'ఏ ప్రశాంత్?'

"అదేమిటండీ పొద్దునే చెప్పానా నా బోయ్ ఫ్రండ్' కిసుక్కున నవ్వింది సుజాత. 'ఇదిగో' టేబిల్‌మీద తిరగవేసి ఉన్న ఫొటో తీసి శేఖర్ చేతిలో పెట్టింది. "ప్రశాంత్ ప్రేయసి లీల. నిన్న మొన్నటివరకు ఇద్దరూ నిరుద్యోగులు. హాయిగా ప్రేమించుకున్నారుట. ఇప్పుడీ అమ్మాయికి మంచి ఉద్యోగం వచ్చిందిట. దాంతో వీడిని తప్పించుకు తిరుగుతోందిట. పాపం మా వాడు 'దేవదాసు' కావటానికి సిద్ధపడుతున్నాడు. కంప్యూటర్ అదీ నేర్చుకున్నాడు. ఏదైనా మంచి కంపెనీలో ఉద్యోగమో, లేకపోతే బిజనెస్‌కి లోనో దొరికితే మళ్ళీ లీల దగ్గిరవుతుందని దేవురిస్తున్నాడు. ఇంతసేపు ఇక్కడే కూచున్నాడు. నాకేం తెలుసు ఈ రోజు సూర్యుడు తూర్పున అస్తమిస్తాడని. మీరిలా వస్తారని తెలిస్తే వాడిని ఉండమనేదాన్నే" బయట ఆటో హారన్ విని పిల్లలకోసం పరుగెత్తింది సుజాత. శేఖర్ నిశ్చేష్టుడయ్యాడు.

లీల ప్రవర్తన చూసి తను పొరబడ్డాడా! సుజాతతో 'జస్ట్ ఫ్రెండ్‌షిప్' అన్నా తన మనస్సులో లీలపై ఆశలు పెంచుకున్నాడు. ఆమెతో అందమైన జీవితం ఊహించుకున్నాడు. తన ఊహలని వాస్తవం చేసుకోటానికి కూడా ప్రణాళికలు సిద్ధం చేసుకున్నాడు కానీ సుజాత ఒక్కరోజు పరాయి మగవాడితో సినిమాకి వెళ్ళటం భరించలేకపోయాడు. శేఖర్ తన సంకుచిత స్వార్థ స్వభావానికి తనే తలవంచు కున్నాడు. లీల మటుకు తను వెదజల్లుతున్న డబ్బు చూసి వెంటపడిందా, కాకపోతే పిల్లల తండ్రి అని తెలిసి కూడా ప్రేమలో పడిందా! 'ఛీ' అనుకున్నాడు శేఖర్.

ఆ ఛీత్కారం తన ప్రవర్తన గురించా? లేక లీల ప్రవర్తన గురించా? లేక భార్య పట్ల అనుమానించటం గురించా ఏమో! మనసంతా కలిచివేసినట్లయ్యింది.

"ఆయ్ నాన్నగారొచ్చారు. నాన్నగారొచ్చారు" పిల్లలిద్దరూ అరుచుకుంటూ వచ్చి బూట్లయినా విప్పకుండా శేఖర్‌ని కావలించుకుని ఒళ్ళోకి ఎక్కేశారు.

"ఏంటి నాన్నా నువ్వసలు లేటుగా ఎందుకొస్తావ్? మమ్మల్ని ఎక్కడికీ తీసికెళ్ళవ్" బుజ్జిగాడు బుంగమూతి పెట్టి తండ్రిని లేత చేతులతో గుద్దుతూ తన అలక ప్రదర్శించాడు.

శేఖర్ కళ్ళ నీరు తిరిగింది. ఒళ్ళో ఉన్న పిల్లలిద్దరినీ రెండు చేతుల్తో గుండెకి హత్తుకుంటూ 'ఈ రోజు నుంచి తొందరగా వస్తాగా' అన్నాడు.

"అరె! ఏమిటిది బూట్లు విప్పొద్దా వెళ్ళండి బూట్లు విప్పి కాళ్ళు చేతులు కడుక్కు రండి" పకోడీల ప్లేటు తెచ్చి పిల్లల్ని మందలించింది సుజాత.

'అవన్నీ నేను చూసు కుంటాలే' అంటూ పిల్లలకి డ్రస్ మార్చి ఒళ్ళో కూచో పెట్టుకుని ఆప్యాయంగా టిఫిన్ తినిపించసాగాడు శేఖర్. ✻